


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

31 సోమవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## రాయనిగూడెం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



**సత్య నిష్ట ఆర్ సి హుజూర్నగర్:** మండల పరిధిలోని రాయిని గూడెం గ్రామం లో ఆదివారం ముత్యాలమ్మ గంగమ్మ పండుగను స్థానిక సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ దేవతలైన ముత్యాలమ్మ తల్లి మారెమ్మ తల్లి కనకదుర్గమ్మ అమ్మవారి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్థులు మేళా తాళలతో బోనాలు ఎత్తుకొని భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండు గురవయ్య గుండు నరసింహ గుండు నరేష్ గుండు అశోక్ గుండు ప్రవీణ్ గుండు శ్రీను తుమ్మల కోటయ్య పరమేష్ ముత్యాలు లక్ష్మయ్య వీరాంజి మిథున్ ఎలేంద్ర అశోక్ లు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన O నెగిటివ్ రక్త కణాల దానంతో ప్రాణం నిలి పిన దుర్గానగర్ వాసి

- **చొరవ తీసుకున్నా మొహమ్మద్ పర్వేజ్**

**మిర్యాలగూడ-ఆగస్టు 29( సత్యనిష్ఠ)**

నిడమనూరు గ్రామానికి చెందిన మా సంస్థ సభ్యులు అనుముల నవీన్ కి రక్త కణాలు (ప్లేటిలెట్స్) 20 వేలకు పడిపోయాయని, అత్యవసరంగా రక్త కణాలు ఎక్కించాలని సమాచారం అందగానే, మా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ పర్వేజ్ హుస్సేన్ కి ఫోన్ చేయడం జరిగింది. వెంటనే స్పందించిన పర్వేజ్ వెంకటాద్రిపాలెం గ్రామం, దుర్గానగర్‌కు చెందిన రక్తదాత అన్వర్ బాబాకి ఫోన్ చేయగా, ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా రాత్రి సమయంలోనే హాస్పిటల్ కి వెళ్లి ఎంతో అరుదైన ఞా- నెగిటివ్‌రక్త కణాలను దానం చేయడం జరిగింది. రక్తదాత అన్వర్ బాబా కి ఫాతిమా సొసైటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు పర్వేజ్. ఈ సందర్భంగా పర్వేజ్ మాట్లాడుతూ భగవంతుడు ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం మీకు ఇచ్చినప్పుడు దయ చేసి ఆ అవకాశాన్ని వదులుకోకండి. కచ్చితంగా రక్తదానం చేయండి.



ప్రస్తుతం డెంగ్యూ సీజన్ నడుస్తుంది. చాలా మందికి రక్త కణాలు విపరీతంగా పడిపోతున్నాయి. దయచేసి ఆరోగ్యంగా ఉన్న యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలి. ఎన్ని కోట్లు పెట్టినా, ఏ ఫ్యాక్టరీలోనూ, ఏ కంపెనీలోనూ రక్తాన్ని తయారు చేయలేరు. రక్తాన్ని ఒక మనిషి మాత్రమే ఇంకో మనిషికి ఇవ్వగలడు. అందుకే రక్తదాతలు దేవుడితో సమానం. రక్తం లేకపోతే ఎంత పెద్ద డాక్టరైనా, ఎంత పెద్ద హాస్పిటల్ అయినా ప్రాణాలను నిలబెట్టలేదు. రక్తం అవసరం వచ్చినప్పుడు మొదట వారి కుటుంబ సభ్యులే ముందుకు రావాలి. బ్లడ్ మ్యాచ్ కానప్పుడు మాత్రమే బయట వారిని ఆశ్రయించాలి. పాత దాతలే మళ్ళీ మళ్ళీ ఇస్తున్నారు, కొత్త వారు ముందుకు రాకపోవడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి యువత రక్తదానానికి ముందుకు రావాలని కోరుతున్నాము.

గమనిక: మా సంస్థ రక్తదానం కోసం ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోదు, ఏ రక్తదాతకు కూడా డబ్బులు ఇప్పించదు. రక్తదానం అనేది వ్యాపారం కాదు, అది సేవ. రక్తదానం చేయదలచిన వారు సంప్రదించండి.

# ఎస్సీ ఎస్టీ తరహాలో బీసీ గణన చేపట్టాలి

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్**




**సత్యనిష్ట ఆర్ సి హుజూర్నగర్**

ఎస్సీ ఎస్టీ తరహాలో బీసీ గణన చేపట్టాలని ఇప్పటికే అనేక దశాబ్దాలుగా బీసీలు వివక్షతకు గురవుతున్నారని అందువల్ల ఇప్పుడు జరుగుతున్న జన గణనలో కులగణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రం అయినా గరిడేపల్లి లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పాల్గొని మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జన గణనలో ఎస్సీ ఎస్టీలను లెక్క కట్టినట్లుగా బీసీలను లెక్కించాలని లేకపోతే బిజెపి పార్టీ దాని మిత్రపక్షాలు తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జాతీయ కుల గణన చేస్తున్న క్రమంలో ఎస్సీ ఎస్టీలకు లెక్కలు ఉన్నట్లే బిసి కులాల లెక్కలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన లాగానే జనగణలో బీసీల సంఖ్యను నమోదు చేయాలని ప్రస్తుతం కులగణ న లో భాగంగా ఉన్న ప్రస్తుత ప్రశ్నావళి ని రద్దు చేయాలని స్పష్టంగా ఉండే కొత్త ప్రశ్నావళి రూపొందించాలని జనాభాకు చెందిన సమాచార డేటా దుర్వినియోగం కాకుండా చూడాలని కచ్చితంగా డేటా లేకపోతే విద్య ఉపాధి సంక్షేమం సరిగా అమలు చేయలేమని రాజకీయ పార్టీలు నిపుణులతో సంప్రదించి కొత్త ప్రశ్నావళి రూపొందించాలని తెలంగాణ బీహార్లలో అవలంబించిన విధానాలు అనుసరించాలని ఆయన సూచించారు, అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించేందుకు కొంతమంది అధికారులు ప్రయత్నిస్తున్నారని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళికల కింద కేటాయించిన నిధులను దారి మళ్ళించటం లేదా సంక్షేమ అభివృద్ధికి సక్రమంగా వినియోగించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ను విజ్ఞప్తి చేశారు షెడ్యూలు కులాలు షెడ్యూల్ తెగలకు చెందిన వారిపై జరుగుతున్న అఘాయిత్యాల కేసులను త్వరితగతిన పరిష్కరించాలని బాధితులకు వేగంగా న్యాయం జరిగేలా చూడటానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపప్రణాళిక నిధులను ఎలాంటి మళ్ళింపు లేకుండా జనాభా ఆధారంగా ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి సంక్షేమ కోసం మాత్రమే ఖచ్చితంగా ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

## జిల్లాలో పిఆర్టియు తెలంగాణ సంఘాన్ని బలోపేతం చేస్తాం

- **గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిబాబు ఆధ్వర్యంలో హర్షవర్ధన్ రెడ్డికి ఫోటో జ్ఞాపిక బహుకరణ**

**నల్లగొండ-ఆగస్టు 30( సత్య నిష్ట )**

ఉపాధ్యాయుల వివిధ సమస్యల పరిష్కార సాధన, ఉపాధ్యాయుల సంక్షేమం పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఈరోజు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారిని నార్కట్పల్లిలో నల్గొండ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి హర్షవర్ధన్ రెడ్డిని స్వాగతిస్తూ, సహజ సిద్ధంగా





పెన్సిల్ తో ప్రత్యేకంగా చిత్రించిన జ్ఞాపికను అందజేస్తూ, చేనేత శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ఉపాధ్యాయుల హక్కులు మరియు సంక్షేమం కోసం కృషి చేయడంలో పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్యాంబాబు ప్రధాన కార్యదర్శి భూపతి సింగ్ మేడివినోద్, ఎన్న భానుప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాహ్నవి మృతికి వైద్యులు, పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

- **ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆగ్రహం**

**విఆర్ పురం-సత్యనిష్ఠ**

కూనవరం మండలం కోతలగుట్ట గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని తెల్లం జాహ్నవి అనారోగ్యంతో మృతి చెందడం అత్యం త విచారకరమని, ఇది ముమ్మాటికీ పాఠశాల యాజమాన్యం మరియు కోతలగుట్ట ఆస్పత్రి వైద్యుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యేనని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యార్థినికి మొదటి రోజు కళ్లు తిరిగి వాంతులు అయినప్పుడే ఆసుపత్రికి తరలించి నప్పటికీ, అక్కడి వైద్యులు సరిగ్గా దయాగ్నోసిస్ చేయకుండా కేవలం వాంతుల బిళ్లలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రాత్రి వేళలోనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని సరిగ్గా అంచనా వేసి మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి రిఫర్ చేసి ఉంటే ఈ రోజు జాహ్నవి సజీవంగా ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం, ఆపై ఖమ్మం ఆసుపత్రులకు తిప్పేలోపే పరిస్థితి విషమించి బాలిక కన్నుమూసిందని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏఎన్ఎం/నర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థుల నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ మృగ్యమైందని కుంజ శ్రీను విమర్శించారు. విద్యార్థిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసినా, పాఠశాల సిబ్బంది వెంటనే స్పందించి మెరుగైన వైద్య సహాయం అందివ్వకుండా హాస్టల్లోనే నిర్బంధించడం దారుణమన్నారు.

**సెలవుల్లో పాఠశాల యాజమాన్యం**

పాఠశాల నిర్వహణ బాధ్యతల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొందని, రెగ్యులర్ ప్రిన్సిపల్ సెలవులో వెళ్లడం, తదనంతరం ఇన్చార్జ్ బాధ్యతలను ఒకరి నుండి మరొకరి కి అక్రమంగా బదిలీ చేస్తూ యాజమాన్యం గెర్హాజరవడం వల్లే ఈ అపశృతి జరిగింద న్నారు. కనీస పర్యవేక్షణ కరువై గిరిజన సంక్షేమ పాఠశాలలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని, పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకోవాల్సిన యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్లే ఏజెన్సీ ప్రాంతాల్లో ఇటువంటి మరణాలు పునరావృతమవుతున్నాయని ఆరోపించారు. జాహ్నవి మృతికి బాధ్యులైన కోతలగుట్ట వైద్య సిబ్బందిపై మరియు పాఠశాల యాజమాన్యంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఎస్ సి ఎస్టీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, మరియు మానవ హక్కుల కమిషన్‌కు వెంటనే ఫిర్యాదు చేయనున్నట్లు కుంజ శ్రీను హెచ్చరించారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల పరిహారం ప్రకటించాలని, అలాగే ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తక్షణ సాయం కింద రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.

## ఎర్ర జెండా అంటే చాలు-ప్రజలకు గుర్తొచ్చేది సిపిఎం పార్టీ జెండానే

- **జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు**

**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా ఆదివారం చిన్నమట్టపల్లి గ్రామంలో శాఖ సెక్రటరీ కారం నర్సిహ్మారావు అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు కారం సుందరయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త పార్టీ జెండా భుజాన వేసుకొని గ్రామాలలో సిపిఎం పార్టీ అభ్యర్థుల గెలుపు మేరేకు పనిచేయాలని సిపిఎం పార్టీ అంటేనే పేదలకు ఒక వరం లాటిదాని పేదలకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ సిపిఎం పేద ప్రజల పక్షాన వుండి పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని గుర్తు చేశారు సున్నం రాజయ్య కుంజ బుజ్జి కారం శిరమయ్య పూనెం సత్యనారాయణ ఆదివాసీల హక్కుల చట్టాల 1/70-జివో 3-పోడు భూముల పట్టాల కోసం పోరాటాలు చేసినటువంటి నాయకులు అని కొనియాడారు మీరు కుడా ఒక నాయకుడిగా ప్రజా ప్రతీ నిధిగా ఎన్నికై ఆదివాసీ హక్కుల చట్టాల కోసం పోరాటం చేస్తూ ప్రజల సమస్యల తెలుసుకుంటు ప్రజలో నాయకుడిగా ప్రజా ప్రతి నిధిగా వుండాలని అన్నారు ఈ కార్యక్రమం లో పిసా చట్టం ఉపాధ్యక్షులు సున్నం దూలయ్య సోడే రాజారావు పండా వెంకటేష్ కారం రమేష్ కారం నాగులు మోసం సుబ్బయ్య గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాశం వారి గూడెం గ్రామంలో ఘనంగా చెట్ల కింది పండుగ





**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్**


తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని రంగుండ్ల గ్రామపంచాయతీ పాశం వారి గూడెం గ్రామంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నట్లు ఈ సంవత్సరం కూడా చెట్లకింది పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నూతనంగా నిర్మించిన ఈదమ్మ ముత్యాలమ్మ ను ఎంతో ఘనంగా ఊరేగింపు తో మొదలై కొత్తగా నిర్మించిన గుడిలో ప్రతిష్టించారు మరియు గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వేడుకొని ప్రతి సంవత్సరం లాగానే వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పండాలని రైతులు కోరుకుంటున్నారు. ఈ యొక్క కార్యక్రమాలకి ఊరి ప్రజలు అందరు చిన్న పెద్దలు యువకులు అందరూ పాల్గొని ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పండుగను జరుపుకోవడం జరిగింది

## చింతూరు ఐటీడీఏ ఉద్యోగ నోటిఫికేషన్‌పై గిరిజన సంఘం అనుమానాలు

- **తేదీ లేకుండా ప్రకటనలు.**
- **గతంలో రాజమండ్రి నుంచి నోటిఫికేషన్లు..**
- **ఇప్పుడు చింతూరు నుంచే ఎందుకు**
- **సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉందా ? లేదా ?**
- **ఉంటే నోటిఫికేషన్ లో ఎందుకు లేదు ?**
- **ఉద్యోగాల భర్తీలో పారదర్శకతపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్.**
- **గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు**

**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా చింతూరు ఐటీడీఏ నుంచి ఇటీవల విడుదలైన ఉద్యోగ నోటిఫికేషన్ పత్రికా ప్రకటనపై పలు అనుమానాలు ఉన్నాయని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆరోపించారు. నిరుద్యోగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నోటిఫికేషన్ ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చింతూరు ఐటీడీఏ నుంచి విడుదలైన ఉద్యోగ ప్రకటనలో తేదీ స్పష్టంగా లేకపోవడం



అనుమానాలకు తావిస్తోందని రామారావు పేర్కొన్నారు. ప్రకటనలో నెల, సంవత్సరం మాత్రమే ఉన్నప్పటికీ.. తేదీ రోజు లేకపోవడంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, గతంలో ఇదే తరహా ఉద్యోగ నోటిఫికేషన్లు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమండ్రి కార్యాలయం నుంచి విడుదలయ్యేవని, అయితే ప్రస్తుతం నోటిఫికేషన్‌ను చింతూరు ఐటీడీఏ నుంచి ఎందుకు విడుదల చేశారనే విషయంపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఒక ఉద్యోగాన్ని ఉద్దేశపూర్వకంగా ఇవ్వకుండా వదిలివేశారేమోననే అనుమానం తమకు ఉందని ఆయన అన్నారు. గతంలో పీటీసీగా పనిచేసిన వ్యక్తికి సంబంధించిన సీనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఆయన మానేశారు కావున ప్రస్తుతం ఆ పోస్ట్ ఉందా లేదా? ఉంటే ఆ పోస్టును ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఎందుకు చూపించలేదనే అంశంపై అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే విడుదల చేసిన నోటిఫికేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వ విధానం/నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు లేకపోవడం కూడా ప్రశ్నలకు తావిస్తోందని లోతా రామారావు అన్నారు. ఉద్యోగాల భర్తీలో పాటించాల్సిన నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్ విధానం తదితర అంశాలను స్పష్టంగా పేర్కొనాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల్లో ఎలాంటి అనుమానాలు లేకుండా నోటిఫికేషన్ ప్రక్రియపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆయన కోరారు. అవసరమైతే సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, నిబంధనల ప్రకారం రాజమండ్రి నుంచి సమగ్రంగా, పారదర్శకంగా నోటిఫికేషన్ విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేలా, ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండేలా అధికారులు తక్షణమే స్పందించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు కోరారు.

# బీహార్ గడ్డపై ప్రభుత్వ లోపాలను ప్రశ్నించిన చిన్నారి ఆదిత్య

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**
ఆరేళ్ల ఆదిత్య – ఇది అద్భుతం కాదు, ఈ దేశ పాలకులకు, ఈ సమాజానికి చావు గంట!
బీహార్ గడ్డపై జరిగింది ఒక చిన్న సంఘటన కాదు. ఇది ఈ దేశ వ్యవస్థకు చెంపపెట్టు.
ఆరేళ్ల పిల్లాడి చేతిలో ఉండాల్సింది పలకా బలపం. కానీ వాడి చేతిలోకి ప్రశ్న వచ్చింది. అంటే మనం ఎంత దిగజారిపోయామో అర్థం చేసుకోండి. పక్కన లాఠీలు పట్టుకున్న పోలీసులు,
ముందు కెమెరాలు,
చుట్టూ జర్నలిస్టులు,
వెనుక ఉద్యోగాల కోసం ఏడుస్తున్న అన్నలు...ఆ మధ్యలో ఆరేళ్ల ఆదిత్య. వాడు క్లాస్ 1వాడికి అక్షరాలు కూడా సరిగ్గా రావు. , నిరుద్యోగం, ప్రభుత్వం, పోలీసుల జులుం గురించి మాట్లాడుతున్నాడు.
ఇది అద్భుతం అనుకుంటున్నారా?
కాదు, ఇది సిగ్గుచేటు.
పాలకులకు, పోలీసు వ్యవస్థకు హెచ్చరిక
ఒక ఆరేళ్ల పిల్లవాడు మీ యూనిఫాం చూసి భయపడటం లేదంటే, మీపై ప్రజలకు ఉన్న భయం పోయి, అసహ్యం మొదలైందని అర్థం.



మీ లాఠీలకు, మీ బూట్లకు, మీ జీపులకు ఒక చిన్న పిల్లవాడు కూడా భయపడటం లేదు. వాడు మిమ్మల్నే నిలదీస్తున్నాడు – "ఎందుకు కొడుతున్నారు? ఎందుకు ఉద్యోగాలు ఇవ్వరు?" అని.
పాలకులారా వినండి... మీరు సృష్టించిన నిరుద్యోగం, మీరు అమ్ముకున్న పరీక్షా పేపర్లు, మీరు నియమించని ఉద్యోగాలు, ఈ రోజు ఆరేళ్ల పిల్లల నోట్లోకి కూడా వచ్చాయి. రేపు ఈ ప్రశ్నలు లాఠీలై మీ అధికారాన్ని బద్దలు కొడతాయి.
జాగ్రత్త! ఈ సమాజానికి, తల్లిదండ్రులకు హెచ్చరిక
ఈ వీడియో చూసి "అబ్బో తెలివైన పిల్లాడు" అని చప్పట్లు కొట్టి వదిలేయకండి. మనం మన పిల్లలకు పుస్తకాలు ఇవ్వాల్సిన వయసులో, పోరాటాలను చూపిస్తున్నాం. వారి బాల్యాన్ని దోచుకుంటున్నాం. ఈ చిన్నారిని అని, "వండర్ కిడ్" అని రాజకీయ ప్రతీకగా మార్చకండి. ఇది చాలా ప్రమాదం. వాడి అమాయకత్వాన్ని మీ రాజకీయ ప్రచారానికి వాడుకోవద్దు. వాడికి ప్రశ్నించే ధైర్యం ఇవ్వండి, కానీ వాడి బాల్యాన్ని చంపవద్దు.
ఈ రోజు వాడు ప్రశ్నిస్తున్నాడు, రేపు మన పిల్లలందరూ ప్రశ్నిస్తారు.అసలు ప్రమాదం ఏమిటో తెలుసా? ఒకవైపు ఉద్యోగం లేక రోడ్డున పడ్డ యువత,మరోవైపు ఉద్యోగం అంటే ఏమిటో తెలియని వయసులోనే ఉద్యోగం కోసం ప్రశ్నించే పిల్లలు...ఈ రెండూ కలిస్తే ఏమవుతుందో తెలుసా? ఒక తరం పూర్తిగా వ్యవస్థపై నమ్మకం కోల్పోతుంది.
యువతకు ఉద్యోగం కావాలి, పిల్లలకు మంచి చదువు కావాలి, ప్రజలకు జవాబుదారీతనం కావాలి.
ఆరేళ్ల ఆదిత్య మనకు వేసిన ప్రశ్న ఇదే –"మీరు బాగు చేయలేని దేశంలో మా భవిష్యత్తు ఏమిటి?" ఇప్పటికైనా పాలకులు వినాలి. లేదంటే ఈ ఆదిత్యలు లక్షల మంది అవుతారు. అప్పుడు మీ కుర్చీలు, మీ అధికారం, మీ లాఠీలు ఏవీ మిమ్మల్ని కాపాడలేవు.ఇది ఒక పిల్లవాడి కథ కాదు, ఈ దేశ భవిష్యత్తుకు రాసిన హెచ్చరిక.

# ఆపదలో ఉన్న చిన్నారికి రక్తదానం చేసి మానవత్వం చాటిన యువకుడు




**నకిరేకల్-ఆగస్టు 30 (సత్య నిష్ఠ):** నకిరేకల్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన దుర్గం నవీన్ కుమారుడు దుర్గం లయన్స్ 2 సంవత్సరాలు అనే పసిబాబుకు అత్యవసరంగా ా పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడింది ఈ విషయం ఆపత్బంధవ్ ఫౌండేషన్ ద్వారా తెలుసుకున్న నల్గొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన గురజాల నరేష్ వెంటనే స్పందించి, నల్లగొండలోని రక్ష బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి చిన్నారి ప్రాణాలకు అండగా నిలిచిన నరేష్‌ను ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. నరేష్ ఇప్పటివరకు 23 సార్లు రక్తదానం చేసి, తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారని వారు తెలిపారు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమే" అంటూ నరేష్ సేవాభావాన్ని పలువురు ప్రశంసించారు.

# కూతురు నీట్ పీజీ పరీక్షకు వెళ్లి తిరిగొచ్చేలోపే విషాదం

- **టిఆర్ఎస్ నాయకుడు సయ్యద్ జాఫర్ సతీమణి మృతి**

**నల్లగొండ- ఆగస్టు 30 (సత్య నిష్ఠ )**
బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ జాఫర్ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఆయన పెద్ద కూతురు నీట్ పీజీ పరీక్ష రాయాల్సి ఉండటంతో ఆమెను హైదరాబాద్‌కు తీసుకెళ్లి పరీక్ష రాయించి తిరిగి నల్గొండకు చేరుకునేలోపే కుటుంబంలో విషాదం నెలకొంది. తమ తల్లి గుండెపోటుతో ఉదయం 11 గంటల సమయంలో మృతి చెంది నట్లు ఆయన చిన్న కూతురు తెలిపింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి.. వెంటనే సయ్యద్



జాఫర్ నివాసం చేరుకున్నారు. అక్కడ జాఫర్‌గారి కుటుంబాన్ని పరామర్శించారు. తన ఇద్దరు కూతుర్లు డాక్టర్ లేనని కాని, తమ ఇంట ఇలాంటి విషాదం జరిగినదని జాఫర్ తీవ్ర ఆవేదన చెందారు , తల్లి ని కోల్పోయిన ఇద్దరు కుమార్తె ల రోదనలతో కంచర్ల తో సహా అక్కడున్నవారందరుతీవ్రంగా చలించిపోయారు. వారిని ఓదార్చడం ఎవ్వరికీ సాధ్యం కాలేదు... కంచర్ల అక్కడే చాలాసేపు ఉండి. కుటుం బ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్థివ దేహాన్ని వారి స్వగ్రామమైన... మేళ్ల చెరువు లో ముస్లిం సంప్రదాయ పద్ధతుల్లో రేపు ఖననం చేయ నున్నారు. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైది రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మారగోని గణేష్ మాజీ ఎంపీ పీ కరీం పాషా,జమాల్ ఖాద్రి, గుండెబోయిన జంగయ్య,సిరిగిరి సురేష్ రెడ్డి, ఇర్ఫాన్,లతీఫ్, హాసన్ సలీం,రఫీ జహంగీర్, తదితరులు వెంట ఉన్నారు.

# ఎంబీబీఎస్, బీడీఎస్ రిజిస్ట్రేషన్ ఫీజులు భారీగా పెంచడం దుర్మార్గం

- **పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్-ఆగస్టు(30 సత్య నిష్ఠ)**



కాళోజీ హెల్త్ వర్సిటీ ఎంబీబీఎస్ మరియు బీడీఎస్ రిజిస్ట్రేషన్ ఫీజులను భారీగా పెంచడం దుర్మార్గమైన విషయమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ మేనేజ్మెంట్ కోట బి కేటగిరీలో గతంలో రూ.40 వేలు ఉన్న ఫీజును ఇప్పుడు ఏకంగా రూ.1లక్షకు పెంచారని, సీ కేటగిరీ ఎన్నారై ఫీజు గతంలో రూ.70 వేలు ఉండగా ప్రస్తుతం రూ .2 లక్షలకు పెంచారని, బీడీఎస్ బి కేటగిరి సీటు గతంలో రూ.20 వేలు ఉండగా ఈ ఫీజును రూ.40 వేలు చేశారని, సీ కేటగిరీ ఎన్నారై ఫీజు గతంలో రూ.40 వేలు ఉంటే ప్రస్తుతం రూ.80 వేలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని లింగంగౌడ్ రాష్ట్ర డిమాండ్ చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ-ఆగస్టు 30 (సత్యనిష్ఠ):** తిప్పర్తి మండలం చిన్నాయగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల నాయకుడు బైరగోని శ్రీనివాస్ గౌడ్ రాజేశ్వరి కుమార్తె స్వాతి మహేష్ గౌడ్ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బియర్స్ జిల్లా నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తిప్పర్తి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులు స్వాతి --మహేష్ గౌడ్ గార్లకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా సాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము.

# రక్తదాతలకు ధన్యవాదాలు

**మహమ్మద్ పర్వేజ్**

**నల్లగొండ / మిర్యాలగూడ ఆగస్టు 30(సత్య నిష్ఠ)**
నిడమనూరు కి చెందిన నెల 16 రోజుల పాప జోష్మిక రక్త కణాలు 20,000 కు పడిపోగా ఏ పాజిటివ్ రక్త కణాలు కావాలని పాప తండ్రి నెంబర్ కు ఫోన్ చేయడం జరిగింది. వెంటనే అషుకి ఫోన్ చేసి చెప్పడంతో వారు వెంటనే వెళ్లి ఏ పాజిటివ్ రక్త కణాలు ఇవ్వడం జరిగింది. గతంలో జూలై నెలలో పాప డెలివరీ కొరకు పాప యొక్క అమ్మగారికి ా నెగిటివ్ కావాలని నిడమనూరు కు సంబంధించిన మన సంస్థ సభ్యులు అన్వర్ సమాచారం ఇవ్వడంతో దుర్గా నగర్ కు చెందిన నితిన్‌ని పంపి ా నెగిటివ్ బ్లడ్ ఇవ్వడం జరిగింది.రక్తదాతలు ఇద్దరికీ హృదయపూర్వక ధన్యవాదములు.ఇట్లు ఫాతిమా ఎన్విరాన్మెంటల్ డెవలప్మెంట్ సొసైటీ రిజిస్ట్రేషన్ .నె . 292/2025 ఎన్జీవో, ఎండీ . పర్వేజ్ , ప్రెసిడెంట్ సెల్ : 9000009739 మిర్యాలగూడ గమనిక: నిడమనూరులో డెంగ్యూ అధికంగా ఉంది, ప్రజలు జాగ్రత్తగా ఉండగలరు. ఫోన్ చేసిన వెంటనే వెళ్లి రక్తదానం చేస్తున్న మా యొక్క సమస్త డోనర్స్ రక్తదాతలకు హృదయపూర్వక ధన్యవాదములు.

